152) ముఖారి

ప॥ హరియే సకలక్రియలై తృప్తి యిచ్చుగాక । యెరవులచేత లెందాకా వచ్చీని ॥

చ॥ నరులకు నరులే పరలోకక్రియలు । సిరిమోహాచారాల జేతురుగాక ।
తరుపాషాణపశుతతులకెవ్వరు సేసే- । రరయగ భ్రమగాక అవి పస్తులున్నవా ॥

చ॥ కొడుకులుగలవారు కోరి పితృముఖమున । కుడుపులు దమవారి గూర్చిపెట్టగా ।
అడరి శ్రీహరియే అన్నియు జా జేకొని । తడవివారి గొంత దయజూచుగాక ॥

చ॥ తారేడ వారేడ దైవము శ్రీవేంకటేశు- । డారయ నంతరాత్ము డని తెలిసి ।
ధారతో యాతనియాజ్ఞ దప్ప కాదివసాన । చేరువ జేసేవెల్లా జేయుడీ యాతనికి ॥